



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
మంగళవారం 17 డిసెంబర్ 2024 3 పేజీలు



# ఇందిరమ్మ ఇండ్లకు ప్రతిబంధకాలు




- యాప్ ఓకే చేస్తేనే ఇల్లు మంజూరు
- ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగానే పరిశీలన
- ప్రారంభమైన ఇందిరమ్మ లబ్ధిదారులు ఎంపిక



**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

కాంగ్రెస్ అధికారం చెపట్టిన తర్వాత ప్రజాపాలనలో లబ్ధిదారులు అడిగిన వారికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారు. ఇంకా పేదలు మిగిలుంటే తర్వాత ఎంపిక చేస్తామని చేప్తున్నారు. నిరుపేదలయ్యి ఉండి గతంలో ఇంటి నిర్మాణం కోసం సహకారం తీసుకోకుంటేనే ఇప్పుడు ఎంపిక చేయబడతారు. ఇల్లు నిర్మాణంలో ఉన్నా... రేషన్ కార్డు లేని వారిని యాప్ తిరస్కరిస్తుందని తెలియడంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలని అర్హులయిన ప్రతి ఒకరికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీలు కోరుతున్నారు. 2లో..

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 94 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన (మిగతా 2లో)

## అట్టహాసముగా ప్రారంభమైన

# సీఎం కప్ పోటీలు

**సూర్య నిజామాబాద్ రూరల్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సపి ాంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సీఎం కప్-2024 క్రీడాకార ులకు పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలు గ్రామపంచాయతి స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలలో నిర్వహించడం జరుగుతుంది. ఇందులో బాగంగా తేది: 16-12-2024 రోజు నుండి 21-12-2024 వరకు నిజామాబాద్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహిం చడం జరుగుతుంది. సోమవారం రోజున క్రీడా పోటీల ప్రారంభ సభ స్థానిక కలెక్టర్ మైదానం నిజామాబాద్ నందు తాహెర్ బిన్ హందాన్, చైర్మన్,




తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమి ప్రారంభించడం జరిగింది. క్రీడాకారులు చక్కటి క్రమశిక్షణతో అనేక విజయాలు సాదించాలని కోరినారు. ఇట్టి కార్యక్రమములో జిల్లా యువజన, క్రీడల అధికారి జె. ముత్తెన్న ,జిల్లా లోని పిజికల్ డైరెక్టర్స్ ,వ్యాయమ ఉపాధ్యాయులు (మిగతా 2లో)



## గ్రూప్ టు పరీక్షలు కేంద్రాలు సందర్శించిన

# అదనపు పోలీస్ కమిషనర్

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్)లి గ్రూప్-2 మూడవ సేషన్స్ పరీక్ష నేపద్యంలో లినిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సి. హెచ్. సింధూశర్మ, ఐ.పి.యస్., ఆదేశాను సారంగా అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్)



బస్వారెడ్డి ఆధ్వర్యంలో వివిధ కళాశాలల యందు ఏర్పాటు చేయబడిన పరీక్షా కేంద్రాలను పరిశీలించారులి. అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి పలుసూచనలు చేశారు. 63 పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా ఈ పరీక్ష కొనసాగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బి.ఎన్.ఎస్.ఎస్ (144 సెక్షన్ ) ను అమలు చేస్తూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియ జేశారు. ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమీషనర్ ( ఎ.ఆర్ ) నాయక్ మరియు ఎ.సి.పిలు, సి.ఐలు, ఎస్.ఐలు మరియు సిబ్బంది విధినిర్వహణలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ప్రతిబంధకాలు

సూర్య నిజామాబాద్ ప్రతినిధి

ఇప్పటికే ఎంపీడీఓ లు, ఇతర ప్రత్యేక అధికారులు పంచాయితీ కార్యదర్శులు, ఇతర సిబ్బందితో సమావేశం అయ్యి దిశానిర్దేశం చేశారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగకూడదని చెబుతున్నా... క్షేత్ర స్థాయిలో అధికార పార్టీ నాయకుల ప్రమేయంతో రాజకీయ రంగు పులుముకుంటుందని ఆందోళన లు వ్యక్తం అవుతున్నాయి. లబ్దిదారుల ఎంపిక సమయంలో గ్యాస్, కరెంటు బిల్లు, ఫించను కార్డు, ఆధారకార్డు తదితర వాటిని ప్రామాణికంగా చూసే అవకాశాలు ఉన్నాయి. మహిళలనే లబ్దిదారులుగా ఎంపిక చేస్తారు. మహిళలు పెద్దవారు లేని సమయంలో రెండో అవకాశం చెప్పలేదు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారిని తెల్ల రేషన్ కార్డు ద్వారా గుర్తిస్తారు. మొదట పుట్టుకతో వికలాంగులైనా వారిని ఎంపిక చేస్తారు. వీరికి సదరన్ ధృవీకరణ పత్రం గ్రామవాసి అయ్యి ఉండాలి. అప్పుడే పంచాయితీ సెక్రటరీ దగ్గర ఉన్న యాప్ ఓపెన్ అయ్యి అర్హులను తేల్చుతుంది. తన దగ్గర ఉన్న యాప్ ద్వారా పంచాయితీ సెక్రటరీ అర్హులను గుర్తించి పై అధికారులకు నివేదిక ఇస్తారు. మొదట ఇల్లు గోడలు, ఆతర్వాత లోపల గదుల నిర్మాణం పై కప్పు వంటివి ఫోటోలు తీసి రికార్డు చేస్తారు. అన్ని నిబంధనలు పూర్తైనా తర్వాతనే యాప్ అర్హులను ఎంపిక చేస్తుందని అధికారులు చెబుతున్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లకు లబ్దిదారులను ఎంపిక చేస్తారని సమాచారం. మండలానికి సుమారు 1500 ఇండ్లు అవసరం ఉంటుందని తెలిపారు. మండలానికి ప్రభుత్వం ఇచ్చే 500 ఇండ్లు ఏమూలలకు సరిపోయేలాలేవు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఇండ్లను మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య

సూర్య - నవీపేట్



పోలీస్ స్టేషన్ పరిధిలోని మట్టయ్య ఫారం గ్రామానికి చెందిన కేతావత్ పీర్ చంద్ (35) పురుగుల మందు తాగి మృతి చెందాడని ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం 8 సంవత్సరాల క్రితం బతుకుతెరువు కోసం దుబాయ్ వెళ్లి సరైన పని లేక తిరిగి వచ్చి ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఈనెల 14 మధ్యాహ్నం పురుగుల మందు సేవించగా 108 అంబులెన్స్ లో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మరణించాడం జరిగిందని తెలిపారు. భార్య కళావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## గోదావరిలో దూకి వ్యక్తి ఆత్మహత్య...

సూర్య - నవీపేట్



నిజామాబాద్ పాటిగల్లి కి చెందిన మాడుగుల సుధాకర్ (42) గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఖానాపూర్ రైస్ మిల్లులో లేబర్‌గా పనిచేసే సుధాకర్ గత కొన్ని రోజులుగా ఆరోగ్యం బాగాలేక మనస్థాపానికి గురై ఆదివారం ఉదయం బాసర టెంపుల్ కు వెళ్లి వస్తానని భార్య లావణ్య తో చెప్పి వెళ్లి యంచ గోదావరి నదిలోకి దూకినాడు అనే విషయాన్ని ఫోన్ ద్వారా తెలుసుకున్న భార్య సంఘటన స్థలానికి వెళ్లి జాలర్లతో వెతికినా మృతదేహం లభ్యం కాలేదు. సోమవారం ఉదయం మళ్ళీ జాలర్లతో వెతకగా మృతదేహం లభ్యమైనట్లు ఆయన తెలిపారు. భార్య మాడుగుల లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## దొంగతనం పై కేసు నమోదు చేసిన పోలీసులు

సూర్య ఎల్లారెడ్డి

గ్రామానికి చెందిన ఎండి ఫరూక్ అహ్మద్ గత ఎనిమిది సంవత్సరాల నుండి ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లో ట్రాన్స్ఫార్మర్లను బిగించడం లాంటి పనులను కాంట్రాక్ట్ తీసుకుని పూర్తి చేసేవాడని. ఇట్టి పనులకు సంబంధించిన వస్తువులను అతని ఇంటిముందు ఉన్న గోదాములో ఉంచే వాడు. ఈ నెల 14 న రాత్రి 08.00 గంటలకు అతను పని ముగించుకుని గోదాం కు తాళం వేసి ఇంట్లోకి వెళ్లి తిని పడుకున్నాడు. ఈ నెల 16 న ఉదయం ఏడు గంటలకు గోదాం దగ్గరకు వెళ్లి చూడగా తాళం పగలగొట్టబడి తలుపులు తెరిచి ఉన్నవి. అతను లోపలికి వెళ్లి చూడగా ఎలక్ట్రిసిటీకి సంబంధించిన కొన్ని వస్తువులు కనబడుటలేదు. ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు గోదాము తాళం పగలగొట్టి దానిలో గల ఎలక్ట్రిసిటీకి సంబంధించిన వస్తువులను దొంగలించినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదుచేసినట్లు ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారు

## పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టు చేస్తున్నారు

సూర్య- బిక్కనూర్



గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులను అడిగితే ప్రభుత్వం పోలీసులచే అడ్డుకుంటుందని, పట్టణ మాజీ సర్పంచ్ తునికి వేణు ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఏడు కోట్ల రూపాయలు సర్పంచులకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉండగా, ఇప్పటివరకు చెల్లించకపోవడంతో అప్పులు చేసి పనులు పూర్తిచేసిన తమకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, లేనిచో సర్పంచులకు ఆత్మహత్యలు శరణ్యం అవుతాయని అన్నారు. సోమవారం పెండింగ్ బిల్లుల కోసం హైదరాబాద్ తరలి వెళ్తారని ఉద్దేశంతో పట్టణ మాజీ సర్పంచ్ తునికి వేణును పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.

## ఇసుక అక్రమంగా తరలింపు

సూర్య మాక్లూర్



డబ్బు సంపాదనే ధ్యేయంగా అక్రమార్కులు అక్రమాలకు తెరలేపుతున్నారు. కొందరు దేవాదాయ భూములను కబ్జా చేస్తుంటే. మరికొందరు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఇంకొందరు అనుమతి లేకుండా మొరం తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఇందుకోసం పొలాల పక్కన ఉన్న వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ముఖ్యంగా సెలవు రోజుల్లో అధికారులెవరు ఉండరని తమ దందాను యథేచ్ఛగా కానిచ్చేస్తున్నారు. మాక్లూర్ మండలంలోని గుంజీలి లో ఇసుక దందా జరుగుతో ంది. గ్రామ శివారులో ఉన్న భూముల నుండి మొరాన్ని కొందరు ఎటువంటి అనుమతులు లేకుండా జేసిబిలతో తవ్వేస్తున్నారు. ట్రాక్టర్లతో రవాణా చేస్తున్నారు. ఆదివారం ప్రభుత్వ అధికారులకు సెలవు..ఇదే అదునుగా చేసుకొని దందా చేస్తున్నారు. నంబరు ప్లేట్లు సరిగ్గా లేని వాహనం ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తూ భవన నిర్మాణాల యజమానులకు విక్రయిస్తున్నారు. ఒక్కో ట్రాక్టరు ఇసుక ట్రిప్పుకు 4500 నుండి 5000 ల వరకు గ్రామంలో విక్రయిస్తున్నాడు. ఈ వ్యవహారం అధికారులకు గతంలో తెలియడంతో రెవెన్యూ ఇన్స్పెక్టర్ షఫీ ఇసుక ట్రాక్టారును పట్టుకోగా తహశీల్దార్ 5000 ఫైన్ తక్కువగా వేయడంతో ఇసుక అక్రమార్కులు మళ్ళీ దందాను యథేచ్ఛగా చేస్తున్నారు. ఇదే అదునుగా భావించి సోమవారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టరును రెవెన్యూ ఇన్స్పెక్టర్ షఫీ పట్టుకున్నారు. పట్టుకొని తహశీల్దార్ ఆకుల శేఖర్ ఆదేశాల మేరకు మాక్లూర్ ఠాణాలో అప్పగించారు. తహశీల్దార్ గ్రూప్ 2 ఎగ్జామ్ డ్యూటీలో ఉన్నందున మంగళవారం చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గోదాం గిడ్రంగి నిర్మాణ పనులకు భూమి పూజ

సూర్య రెంజల్

రైతుల సంక్షేమ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని నిజామబాద్ ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి అన్నారు. రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో సోమవారం రెంజల్ ప్రాథమిక సహకార సొసైటీ సహకారంతో చైర్మన్ మోహినోద్దీన్ ఆధ్వర్యంలో గోదాం గిడ్రంగి నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల సంక్షేమ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, రైతుల కొరకు వారి అవసరాల మేరకు 250 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మించేందుకై నిధులను స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో కేటాయించడం జరిగిందని అన్నారు. అలాగే సొసైటీ ఆధ్వర్యంలో ఎరువుల కొనుగోలు చేసుకోవాలని రైతులకు సూచించారు. రైతుల సంక్షేమం కోసం డిసిసిబి బ్యాంకును కూడా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ శరత్, సొసైటీ డైరెక్టర్లు ఖదీర్ పాషా, సాయిలు,నారాయణ, చంద్రకళ, సావిత్రి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్ రాజు, కాంగ్రెస్ బోధన్ అసెంబ్లీ యూత్ అధ్యక్షులు కార్తీక్, మండల యూత్ అధ్యక్షులు కిరణ్, నాయకులు ధనుంజయ్, ఇంద్రారెడ్డి, లచ్చువార్ నితిన్,రవి, కృష్ణ, గ్రామ రైతులు సంతోష్, నాగన్న, గంగాధర్ రమేష్, తదితరులు ఉన్నారు.





## రాజంపేట మండలంలో ప్రజావాణి కార్యక్రమం

సూర్య రాజంపేట

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం రాజంపేట మండలంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగవంతం చేయాలని ప్రధానంగా చర్చ జరిగింది. అలాగే, ప్రజల నుంచి వచ్చిన ఇతర అభ్యర్థనలు, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తాసిల్దార్ సంతోషి , మండల గిర్దవర్ లక్ష్మయ్య , ఎంపీవో రఘురాం , ఎంఈఓ పూర్ణచందర్ , ఏపీఎం సాయిలు , హెల్త్ ఎంపీహెచ్ఎస్ ఎం.డి. మంజూర్, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ మొహమ్మద్ మొయినుద్దీన్ , హైమావతి , మిషన్ భగీరథ ఏ.ఇ.రజిత , ఇతర సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి వచ్చిన దరఖాస్తులపై చర్చించి, వాటికి ఆమోదం తెలుపుతూ తదుపరి చర్యలు చేపట్టారు. అలాగే, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వివిధ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అందజేయడంపై దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారులు ఎదుట ప్రస్తావించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే విషయంలో కఠినమైన దశలు అనుసరించి త్వరగా పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజి తరువాయి)

ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అట్టహాసముగా ప్రారంభమైన సి యం కప్ పోటీలు

(మొదటి పేజి తరువాయి)

పాల్గొన్నారు. ఇట్టి పోటీలలో వెయ్యి మంది క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన ఎంపికైన వారిని తేది: 27 డిసెంబర్ 2024 నుండి 02 జనవరి 2025 (07 రోజులు) వరకు హైదరాబాద్ లో జరుగు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు పంపడం జరుగుతుంది. %చీశీవ%: 1. తేది: 17-12-2024 రోజున చెస్ క్రీడా స్థానిక బాల భవన్, నిజామాబాద్ నందు నిర్వహించ జరుగును. కావున చెస్ క్రీడాకారులు చెస్ బోర్డ్స్ ను తమ వెంట తీసుకోనిరాగలరు ఉదయం 9.00 గం.లకు రిపోర్ట్ చేయవలెను. తేది: 18-12-204 రోజున సైక్లింగ్ పోటీలు కంటేశ్వర్ బై పాస్ రోడ్డు లో నిర్వహించడం జరుగుతుంది. పాల్గొను క్రీడాకారులు ఉదయం 7.00 గం.లకు రిపోర్ట్ చేయవలెను. 3. తేది: 20-12-204 రోజున జరగవలసిన బాక్సింగ్ పోటీలు తేది: 19-12-2024 రోజున జరుగుతాయి. ఉదయం 9.00 లకు ఓల్డ్ కలెక్టర్ గ్రౌండ్ నందు రిపోర్ట్ చేయవలెను. 4. తేది: 18-12-2024 రోజున జరగవలసిన నెట్ బాల్ పోటీలు తేది: 21-12-2024 రోజున జరుగుతాయి.

## అయ్యప్ప ఆలయ దాతలకు సన్మానం

సూర్య- బిక్కనూర్



మండల కేంద్ర శివారులో ఉన్న హర హర పుత్ర అయ్యప్ప ఆలయ అభివృద్ధికి తమ వంతుగా సహకారం అందిస్తున్న భక్తులను ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఘనంగా సత్కరించారు. మండలంలోని తిప్పాపూర్ కు చెందిన కుంట లింగారెడ్డి, బిక్కనూర్ కు చెందిన తంసప్ డీలర్ సాగర్ ను ఆలయ కమిటీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, అయ్యప్ప అన్న ప్రసాద కమిటీ అధ్యక్షుడు వెంకట సుబ్బారావు శాలువా కప్పి స్వామివారి మెమెంటోలను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దాయారి సాయి రెడ్డి, అయ్యప్ప మాలదారులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల ర్యాలీ



**సూర్య మాక్లూర్**

తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీయుసీ ఐ) ఆధ్వర్యంలో మాక్లూర్ మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం వరకు బీడీ కార్మికులు ర్యాలీ,తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్ పద్మావతి కి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వనమూల కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 7 లక్షల మంది కార్మికులు బీడీలు చేస్తూ జీవనం కొనసాగి స్తున్నారని అన్నారు. గతంలో నెలకు 26 రోజుల పని దొరికేదని ఇప్పుడు పరిస్థితు లలో నెలకు 8 నుండి 12 రోజులు పని మాత్ర మే దొరుకుతుందన్నారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీడీ ఇండస్ట్రీ పై కక్షపూరితంగా వ్యవహరిస్తూ బీడీలపై పుర్రె ఎముకల ముద్రీకరణ చేసి అలాగే జీఎస్టీ ని విపరీతంగా పెంచి బీడీ పరిశ్రమలను కుదేలు అయ్యే విధంగా చేశారని అన్నారు? బీడీ పరిశ్రమలో చేతినిండా పని దొరకక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తద్వారా కుటుంబ పోషణ భారమై దినదిన గండంగా గడుపుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు.ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీడీలు చేసే కార్మికులను ఆదుకోవడానికి 4000 రూపాయల జీవనభృతిని ఇస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడుస్తున్న ఇంతవరకు జీవన భృతి అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణం అమలు చేయా లని రేషన్ కార్డు లేని వారికి నూతన రేషన్ కార్డు ఇవ్వాలని ఇంటి స్థలం ఉన్నవారికి ఇల్లు కట్టుకోవడానికి పది లక్షల రూపాయల రుణాన్ని ఇవ్వాలని అన్నారు.బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న వివిధ కేటగిరీలకు చెందిన ఉద్యో గులందరికీ జీవన భృతిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్ జిల్లా నాయకులు కిషన్,సాయి రెడ్డి,టీయుసీఐ జిల్లా నాయకులు మురళి,గంగాధర్, కార్మికులు సుజాత,లావణ్య, లక్ష్మి,సరోజ, నందిని,రజిత , జమున, సుశీల, సరోజ, సుమారు 600 మంది బీడీ కార్మికులు పాల్గొన్నారు.



## గోరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**సూర్య- బిక్కనూర్**

గోరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గోమాత సంరక్షణ జాతీయ ప్రతినిధి బాలకృష్ణ గురుస్వామి చెప్పారు. గోవుల రక్షణ కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అఖిలభారత గో సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గోవులను పూజించాలని, రాష్ట్రంలో గోవధ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా హిందూ సంఘాల సభ్యులు బాలకృష్ణ బృంద సభ్యులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప అన్నప్రసాద కమిటీ అధ్యక్షుడు వెంకట సుబ్బారావు, సభ్యులు రమేష్ యాదవ్, సామల భరత్ కుమార్,దన్నారపు కృష్ణ, దన్నారపు శ్రీనివాస్, పెట్రోల్ బంక్ శ్రీనివాస్, అయ్యప్ప మాలధారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సాఫ్ట్ బాల్ జిల్లా సీనియర్ ప్రాబబుల్స్ జట్ల ఎంపిక

**సూర్య ఇందూరు**



ఈరోజు జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ క్రీడా మైదానంలో సీనియర్ సాఫ్ట్ బాల్ పురుషులు మరియు మహిళల ప్రబబుల్స్ జట్లను ఎంపిక చేసినట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ తెలిపారు. జనవరి మొదటి వారంలో శిక్షణ శిబిరం నిర్వహించి తుది జట్టును ఎంపిక చేసి రాష్ట్ర పోటీలకు పంపుతామన్నారు. ఈ యొక్క ఎంపికను జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పల లక్ష్మీ నరసయ్య ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ జనవరి రెండవ వారంలో జరిగే రాష్ట్ర పోటీలలో జిల్లా జట్టును ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్, జిల్లా సాఫ్ట్ బాల్ కోచ్ లు ఈ నరేష్, హెచ్ అనికేత్, కె సంజీవ్ మౌనికలు పాల్గొన్నారు.

## ఒలింపిక్ సంఘానికి సి యం కప్ లో చోటు లేదు.

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

సోమవారం నుండి కలెక్టర్ మైదానం లో ప్రారంభమైన సి యం కప్ ఆటల పోటీలలో ఒలింపిక్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులను ప్రోటో కాల్ లో మర్చిపోయారు.అంతే కాకుండా నూడా చైర్మన్ జిల్లా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు పేరు ను కూడా ఇన్విటేషన్ కార్డు లో మర్చిపోయారా కావాలని పెట్టా లేదా అయితే ఒలింపిక్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులను సంప్రదించాగా డి వై ఎస్ ఓ ఫోన్ చేసారని కానీ ఇన్విటేషన్ లో పేర్లు లేకపోవడం వల్లనే సి యం కప్ ప్రారంభోత్సవానికి రాలేదని తెలిపారు.అలాగే ప్రోటోకాల్ విషయంలో కలెక్టర్ ను కూడా సంప్రదిస్తామని జిల్లా ఒలింపిక్ సంఘఅధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు..ఆటల పోటీలకు ఆటలకు సంబందించిన అధ్యక్ష, కార్యదర్శుల పేర్లను ప్రోటోకాల్ పాటించకపోవడం ఇది ఎవరి వై పాల్యం. మైదానం లో వ్యాయమ ఉపాధ్యాయులు కూడా ఒలింపిక్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులను పిలవకపోవడం పై గుస గుసలు మాట్లాడుకోవడం విద్దురం. అలాగే నూడా చైర్మన్ ను కూడా పిలవకపోవడం పై కూడా విమర్శలు వినబడుతున్నాయి.

## క్రికెట్ లో సత్తా చాటుతున్న ఆముద మణికంఠ


**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రానికి చెందినటువంటి ఆముద మణికంఠ క్రికెట్ ఆటలలో తన సత్తాను చాటుకుంటున్నాడు. రాజంపేట గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ ఆముదా సౌమ్య నాగరాజుల కుమారుడు ఆముదా మణికంఠ ఇటీవల జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో ఎంపికై రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాగా. ఈ వారం రోజులుగా ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న పోటీలలో నిజామాబాదు ఉమ్మడి జిల్లా పోటీలలో 7 ఓవర్లలో 22 రన్నులు చేసి. 5 వికట్లు తీసి అందరిని ఆశ్చర్యానికి గురి చేశారు.మొదటి మ్యాచ్ లోనే తన సత్తా చాటీ పలువురీ అభినందనలు పొందుతున్నారు..

## నేడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**సూర్య రాజంపేట**



రాజంపేట అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద నేడు నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప భక్తులు ఒక ప్రకటనలు తెలిపారు .ఉదయం 11:00 గంటలకుఅయ్యప్ప మహాపడి పూజ మధ్యాహ్నం 2:00 గంటలకు అన్నప్రసాదం పంపిణీ సాయంత్రం 6:00 గంటలకు అయ్యప్ప స్వామి ఊరేగింపుభజన కార్యక్రమం అందువల్ల భక్తులు అధిక సంఖ్యలో హాజరై శబరిగిరీశుని కృపా కటాక్షాలు పొందగలరు కోరారు.

## ఇందిరమ్మ ఇండ్లను అర్హులకే ఎంపిక చేయాలి

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్**

**సూర్య,లింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్లను అరువులకే ఎంపిక చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ అధికారులకు సూచించారు.ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం సోమవారం లింగంపేట్ మండల కేంద్రంలో ఇండ్ల సర్వే చేస్తున్న అధికారులు ఎంపీడీవో నరేష్,ఈవో శ్రావణలతో కలిసి ఇండ్ల సర్వేలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారైనా అర్హులను ఇందిరమ్మ ఇండ్ల మంజూరి కోసం గుర్తించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు,లింగంపేట్ టౌన్ అధ్యక్షులు ప్రసాద్ గౌడ్, సమన్వయ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నరేష్, మండల యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దూరిశెట్టి అశోక్, కొడ రవి,బైరయ్య,కిరణ్,సలీం తదితరులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ సంబరాలలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్ పర్సన్, మాజీ మున్సిపల్ చైర్మన్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని మత్తమాల గ్రామంలో సి.యస్.ఐ చర్చి లో ఆదివారం ,సెమీ క్రిస్మస్ సంబరాలు చర్చి (ఫాదర్) పాస్టర్స్ రుబెన్, మాణిక్యం, ఇమ్మానుయేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సెమీ క్రిస్మస్ సంబరాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలను ఉద్దేశించి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ మన జీవితంలో జరిగే, ప్రతి విషయంలో మంచిని మాత్రమే స్వీకరించాలని దైవ సన్నిధిలో ఉన్నప్పుడు మనస్సు ఏకాగ్రతతో, అంతఃకరణ శుద్ధితో దేవున్ని ప్రార్థించుకోవాలన్నారు. వీరితో పాటు మాజీ జెడ్పిటిసి సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మత్తమాల మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మత్తమాల సొసైటీ వైస్ చైర్మన్ పద్మారావు, మత్తమాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాల్మన్, దావీద్ తదితరున్నారు.

## లింగంపేట్ ఎంపీడీవో నరేష్

**సూర్య,లింగంపేట్**



వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని లింగంపేట్ ఎంపీడీవో నరేష్ హాస్టల్ సిబ్బందికి సూచించారు. ఆయన సోమవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా మండల కేంద్రంలోని ఎస్సీ,బిసి, వసతి గృహాలోని వంటశాలను,త్రాగునీరు మినరల్ వాటర్ శుద్ధి చేసే యంత్రాన్ని,బాత్రూములను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మినరల్ వాటర్ శుద్ధి చేసి అందించాలన్నారు.నీరు శుద్ధి చేసే యంత్రం రిపేర్ ఉండడంతో దాన్ని త్వరలోనే సరిచేస్తామని హాస్టల్ సిబ్బంది తెలిపారు.వీరి వెంట లింగంపేట్ ఎంపీఓ మలహరి,ఈవో శ్రవణ్ కుమార్ వసతి గృహాల సిబ్బంది ఉన్నారు.

## శుభకార్యంలో పాల్గొన్న సామాజికవేత్త సుభాష్ రెడ్డి

**సూర్య- బిక్కనూర్**




మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన పట్లూరి ప్రశాంత్ రెడ్డి కుమార్తె జన్మదిన వేడుక లను సోమవారం నిర్వహించారు. ఈ శుభకార్యానికి ప్రముఖ పారిశ్రామికవేత్త, సామాజిక సేవకుడు తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దమల్లారెడ్డి సింగిల్ విండో సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్, మాజీ గ్రామపంచాయతీ కో ఆప్షన్ మెంబర్ పెంజర్ల సతీష్ రెడ్డి, ఎస్సార్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ అధ్యక్షుని జన్మదిన సందర్బంగా అన్నదానం

**సూర్య కామారెడ్డి**



లయన్స్ క్లబ్ అధ్యక్షులు కె శ్యామ్ గోపాల్ రావు కామారెడ్డి లైన్స్ క్లబ్ అధ్యక్షులు గారి జన్మదిన శుభ సందర్భంగా వారికి మన లైన్స్ క్లబ్ మిత్రులందరి పక్షాన భారీ ఎత్తున అన్న దాన కార్యక్రమము నిర్వహించారు .లయన్స్ క్లబ్ అధ్యక్షునికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ శ్యాం గోపాల్ రావు జన్మదిన సందర్భంగా వారు ప్రతి సంవత్సరము పేదలకు అన్నదానం చేసిన విధంగానే సోమవారం కూడా స్థానిక బాంబే క్లాస్ ఆవరణలో వందలాది మందికి అన్నదానం చేశారు. మనము, మన కుటుంబం జన్మదిన జరుపుకోవడం మామూలే. పేదలకు అన్నదానం చేయడం అనేది చాలా గొప్ప విషయం.అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమం లో శంగోపాల్ తో పాటు లయన్స్ ప్రతినిధులు ఎం రాజన్న ట్రెజరర్ ధర్మరాజు,%ంతీ జూ జ% నరసింహం సూర్య ప్రకాష్, బాంబే క్లాత్ హౌస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కామారెడ్డి సబ్ జైలు ను ఆకస్మికంగా తనిఖీ చేసిన

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్

**సూర్య కామారెడ్డి**



తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కామారెడ్డి ఆధ్వర్యం లో సోమవారం కామారెడ్డి సబ్ జైల్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి %వీం%. టీ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్ జైల్లో ఖైదీల వివరాలు సేకరించారు. ఖైదీల సౌకర్యాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంట గది, వంట ఆహార సామాగ్రి తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది మోహన్ రావు, సబ్ జైలు సూపరింటెండెంట్ సంజీవ రెడ్డి ,జిల్లా న్యాయసేవాధికార సంస్థ జూనియర్ అసిస్టెంట్స్ శ్రవణ్ కుమార్ ,సాయిప్రణీత్ పాల్గొన్నారు.